

నందినగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, మాజీ కార్పొరేటర్ భారతీనాయక్



బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14లో ఇంటింటి ప్రచారం చేస్తున్న వెంకటేశ్వరకాలనీ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాములు చౌహాన్ తదితరులు

# సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలి

## ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్/ఖైరతాబాద్/హిమాయత్‌నగర్,నవంబర్ 13: పేదలకు మంచిచేసేలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని ఓల్డ్ వెంకటేశ్వరనగర్ బస్తీలో, సోమాజిగూడ డివిజన్ పరిధిలోని ఎంఎస్ మక్తాలో బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ..తొమ్మిదిన్నర ఏళ్లుగా పేదలకు ఉపయోగపడేలా అనేక సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేసిందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు తదితర పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని వివరించారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్ సిలిండర్, రూ.15లక్షల ఆరోగ్య బీమా, రూ.5లక్షల జీవిత బీమా తదితర పథకాలను ప్రవేశపెట్టనున్నామన్నారు. పేదలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ పార్టీని మూడోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అద్యక్షుడు రాములు చౌహాన్, మాజీ కార్పొరేటర్ భారతీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే దానంను గెలిపించాలంటూ.....

ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలంటూ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ సోమాజిగూడలోని బీఎస్‌మక్తాలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోలను ఓటర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎస్‌కే అహ్మద్, మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, బీసీ సెల్ నాయకులు ఆనంద్ గౌడ్, రజినీ, ఉత్తమ్ జగన్, గయాసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



అక్కా..! గెలిపించాలి: ఓల్డ్ వెంకటేశ్వరనగర్ బస్తీలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ఖైరతాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్

### ఇంటింటా మ్యానిఫెస్టో కరపత్రం అందజేత

నిత్యం ప్రజా సేవకే అంకితమై సేవలు అందిస్తున్న ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్‌ను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ హిమాయత్‌నగర్ డివిజన్ నాయకుడు జి.రామన్‌గౌడ్ ప్రజలను కోరారు.

ఎన్నికల ప్రచారం భాగంగా ఆయిల్‌సీడ్స్ కాలనీలో ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ గడపగడపకు వెళ్లి మ్యానిఫెస్టోను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అభిషేక్,పురుషోత్తం,జైస్వాల్, మల్లేశ్,జక్కి పాల్గొన్నారు.



ఖైరతాబాద్: బీఎస్ మక్తాలో ఓటర్లకు మ్యానిఫెస్టోను అందజేస్తున్న కార్పొరేటర్ సంగీత యాదవ్



హిమాయత్‌నగర్: ఆయిల్‌సీడ్స్ కాలనీలో ప్రజలకు మ్యానిఫెస్టోను పంపిణీ చేస్తున్న రామన్‌గౌడ్



సోమాజిగూడ డివిజన్ పరిధిలోని ఎంఎస్ మక్తాలో ఇంటింటా ప్రచారం చేస్తున్న దానం నాగేందర్‌కు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు– బంజారాహిల్స్



సోమాజిగూడ డివిజన్ బీఎస్‌మక్తాలోని 101, 102 బూత్‌ల పరిధిలో బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, నాయకులు రజినీ, ఉత్తమ్ జగన్, గాయాజుద్దీన్‌లు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. –ఖైరతాబాద్.

## ఈవ్‌టీజింగ్ చేస్తున్న యువకుడిపై కేసు

బంజారాహిల్స్, నవంబర్ 13: ట్యూషన్‌కు వెళ్తున్న బాలికను ఈవ్‌టీజింగ్ చేస్తున్న యువకుడిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఫస్ట్ లాన్సర్ ప్రాంతానికి చెందిన బాలిక(14) బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 11లోని ఓ స్కూల్‌లో ట్యూషన్‌కు వస్తున్న క్రమంలో కొన్నిరోజులుగా సయ్యద్ ఒసామా షా అనే యువకుడు వెంబడిస్తున్నాడు. తనతో మాట్లాడాలంటూ ఒత్తిడి చేయడంతో పాటు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్నాడు. ఈ విషయాన్ని బాలిక తన తండ్రికి చెప్పడంతో సోమవారం అతడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై ఐపీసీ 509 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పేరుకుపోయిన వ్యర్థాలు తొలగింపు



నారాయణగూడ ఫ్లైఓవర్ సమీపంలో చెత్తను తొలగింపజేయిస్తున్న జాయింట్ కమిషనర్ ఉమా ప్రకాశ్ తదితరులు

హిమాయత్‌నగర్,నవంబర్13: దీపావళి పండుగ సందర్భంగా హిమాయత్‌నగర్‌లో పేరుకుపోయిన బాణసంచా,అలంకరణకు సంబంధించిన వ్యర్థాలను సోమవారం జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు తొలగించి శుభ్రపరిచారు. నారాయణగూడ ,హిమాయత్‌నగర్, కింగ్ కోఠి, లిబర్టీ,హైదర్‌గూడతో పాటు బస్తీలు,పలుల కాలనీల్లో జీహెచ్ఎంసీ జాయింట్ కమిషనర్ ఉమా ప్రకాశ్,అంబర్‌పేట సర్కిల్ –16 ఏఎంహెచ్‌వో డాక్టర్ జ్యోతిబాయి పర్యటించి ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటు చేసి పేరుకు పోయిన చెత్తను వేగవంతంగా తొలగింపజేయించి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య విభాగం ఎస్ఎస్ తిరుపతి నాయక్,ఎస్ఎఫ్ఎలు సోమయ్య,ఎం.శ్రీనివాస్, సతీష్‌చంద్ర, కామేష్,మధు ,శ్రీనివాస్,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీనుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు..

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలో పలు పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. బంజారాహిల్స్ డివిజన్ ఎన్‌బీనగర్‌కు చెందిన బీజేపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జి.రాజు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బంజారాహిల్స్ డివిజన్‌లో ప్రేమ్‌నగర్‌కు చెందిన పలువురు యువకులు దానం నాగేందర్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. రానున్న ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో విజయం సాధించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుక అందిస్తామని దానం నాగేందర్ ధీమా వ్యక్తం చేశారు. –బంజారాహిల్స్

